సాక్షి పశ్చిమగోదావరి

శనివారం । 20 । జనవరి । 2024



అక్కరకు వస్తున్న 'ఆసరా'

రాష్ట్రంలో డ్వాక్రా మహిళలకు నాలుగో విడత వైఎస్సార్ ఆసరా నిధుల విడుదలకు ప్రభుత్వం కసరత్తు పూర్తి చేసింది.

8లో ▸



తణుకులో క్యాన్సర్ విభాగం

తణుకు జిల్లా కేంద్ర ఆస్పత్రిలో క్యాన్సర్ కేర్ డెలివరీ టెక్నాలజీ సొల్యూషన్స్ విభాగాన్ని ప్రారంభించారు.

8లో ▸



మెరిసిన భీమడోలు పంచాయతీ

తిరుపతిలో జరుగుతున్న జాతీయ సదస్సులో భీమడోలు పంచాయతీ అరుదైన గౌరవాన్ని దక్కించుకుంది.

8లో ▸

న్యూస్‌రీల్

ఏడీజే కోర్టు పరిశీలన



పరిశీలిస్తున్న జిల్లా జడ్జి పురుషోత్తంకుమార్

తాడేపల్లిగూడెం (టీఓసీ): తాడేపల్లిగూడెం ఏడీజే కోర్టును శుక్రవారం జిల్లా జడ్జి పురుషోత్తం కుమార్ పరిశీలించారు. ప్రారంభోత్సవ ఏర్పాట్లపై ఆయన సమీక్షించి సూచనలు చేశారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కె.ప్రకాశ్‌బాబు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సూర్య కిరణ్‌శ్రీ, సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి అన్నామణి, ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి అరుంధతి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అప్పిరెడ్డి పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు



మాట్లాడుతున్న సలహా మండలి చైర్మన్

భీమవరం: రబీ సాగులో నీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కైగాల శ్రీనివాసరావు కోరారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 4.17 లక్షల టన్నులు ఖరీఫ్ ధాన్యం కొనుగోలు చేయడంతో రైతులు సంతోషంగా ఉన్నారన్నారు. కొందరికి ధాన్యం సొమ్ములు, గోకుల షెడ్ల నిమిత్తం బకాయిలు, పశు బీమా పెండింగ్‌లో ఉందని వాటిని ఇప్పించాలని కోరారు. ఏప్రిల్ 10న కాలువలు కట్టివేస్తామని నీటిపారుదలశాఖ అధికారులు అంటున్నారని, నాట్లు ఆలస్యమైన కారణంగా ఏప్రిల్ 30 వరకు సాగునీరు అందించాలన్నారు. వంతుల వారీ విధానంపై ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసి పక్కాగా అమలు చేయాలని సూచించారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, నీటిపారుదల శాఖ ఈఈ ఎం.దక్షిణామూర్తి, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు కొట్టి కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

వెంపటాపునకు గ్లోబల్ అవార్డు



తణుకు అర్బన్: పట్టణానికి చెందిన చిత్రకారుడు డాక్టర్ వెంపటాపు అంతర్జాతీయ కళామణి గ్లోబల్ అవార్డుకు ఎంపికయ్యారు. ఇటీవల ఢిల్లీకి చెందిన క్రియేషన్స్ సంస్థ నిర్వహించిన అంతర్జాతీయ ఆన్‌లైన్ పెయింటింగ్ పోటీల్లో ఆయన గీసిన ఐయామ్ నాట్ విత్‌అవుట్ ట్రీ చిత్ర రచనకు అవార్డు దక్కింది. పోటీల్లో ఆంధ్రప్రదేశ్, జర్మనీ, వియత్నాం, మహారాష్ట్ర, మొహాలీకి చెందిన ఐదుగురు చిత్రకారులు ప్రథమ విజేతలుగా ఎంపిక కాగా, తాను ఒకడినని వెంపటాపు చెప్పారు.

కులగణన సర్వే ప్రారంభం

భీమవరం (ప్రకాశం చౌక్): జిల్లాలో కులగణన సర్వే శుక్రవారం ప్రారంభమైంది. తొలిరోజు 16,723 కుటుంబాలకు సంబంధించి 28,850 మందిని సర్వే చేశారు. జిల్లాలో 529 సచివాలయాల పరిధిలో 4,206 క్లస్టర్లలో కులగణన ప్రారంభించారు. మొత్తం కులగణన క్లస్టర్లు 9,654 ఉన్నాయి.

ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయాలి

భీమవరం (ప్రకాశంచౌక్): ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు బాధ్యతతో పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఎస్.రామసుందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ నుంచి రీ సర్వే స్టోన్ ప్లాంటేషన్, స్వమిత్వ, ధాన్యం కొనుగోలు, సివిల్ సప్లయిస్, సర్వే–ఎఫ్ లైన్, సబ్ డివిజన్ తదితర ఆరు అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఆచంట, పాలకొల్లు, పెనుమంట్ర, పోడూరు, యలమంచిలి మండలాల్లోని ఆర్‌బీకేల్లో ధాన్యం కొనుగోలు వివరాలు తెలుసుకున్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు అనుగుణంగా గోనె సంచుల కొరత రాకుండా చూసుకోవాలన్నారు. రీ సర్వే జరుగుతున్న గ్రామాల్లో ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. సివిల్ సప్లయిస్ గోడౌన్‌లను క్రమం తప్పకుండా తనిఖీలు చేయాలన్నారు. డీఆర్వో బి.శివన్నారాయణరెడ్డి, ఆర్డీఓలు కె.శ్రీనివాసులురాజు, కె.చెన్నయ్య, జిల్లా పంచాయతీ అధికారి జీవీకే మల్లికార్జునరావు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల గ్రీవెన్స్

భీమవరం (ప్రకాశంచౌక్): ఉద్యోగుల అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని డీఆర్వో బి.శివన్నారాయణరెడ్డి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లో ఉద్యోగుల గ్రీవెన్స్‌లో భాగంగా 14 మంది నుంచి దరఖాస్తులు స్వీకరించారు.

పాలకొల్లు నియోజకవర్గం యలమంచిలి మండలంలో మైనర్ పంచాయతీ బాడవ. గ్రామ జనాభా 2,508 మంది. జనసేన పార్టీ ప్రాబల్యం అధికంగా ఉండే ఈ గ్రామం టీడీపీ పాలనలో ఏళ్ల తరబడి అభివృద్ధికి **ఆమడ దూరంలోనే ఉంది. గత ఎన్నికల్లో 1,816 ఓట్లకు అత్యధికంగా 1,254 ఓట్లు జనసేన పార్టీకే పోలయ్యాయి. అయితే గత టీడీపీ ప్రభుత్వం మాదిరి వివక్ష చూపకుండా గ్రామాభివృద్ధికి బాటలు వేసింది జగన్ సర్కారు.**

ఇదీ మార్పు

బాడవ బాగుపడింది



ఆరోగ్యమస్తు.. యలమంచిలి మండలం బాడవ గ్రామంలో హెల్త్ సెంటర్ భవనం

సాక్షి, భీమవరం/యలమంచిలి: రాజకీయాలకు అతీతంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందిస్తోందని చెప్పడానికి చక్కటి నిదర్శనం పాలకొల్లు నియోజకవర్గంలోని బాడవ గ్రామం. ఇక్కడ అధిక శాతం ప్రజలు వేరే పార్టీకి ఓటేసినా వివక్ష చూపకుండా పేదరికమే ప్రామాణికంగా ప్రభుత్వం పథకాలు అమలుచేస్తోంది. నాలుగున్నరేళ్లలో గ్రామాభివృద్ధి, సంక్షేమానికి రూ. 20.27 కోట్లు వెచ్చించింది. గ్రామస్తులకు డీబీటీలో రూపంలో రూ.12.72 కోట్లు, నాన్ డీబీటీ రూపంలో రూ.4.65 కోట్లు లబ్ధి చేకూర్చింది. గత టీడీపీ పాలనలో ఆ పార్టీ నాయకులకే ప్రభుత్వ పథకాలు అందే పరిస్థితి ఉండగా, ప్రస్తుతం సీఎం జగన్ పాలనలో గ్రామంలోని జనసేన, తెలుగుదేశం పార్టీలకు చెందిన నేతల కుటుంబాలకు అమ్మఒడి, ఆసరా, రైతు భరోసా, జగనన్న విద్యాదీవెన, వైఎస్సార్ బీమా తదితర పథకాల ద్వారా లక్షలాది రూపాయల లబ్ధి చేకూర్చడం ప్రభుత్వ చిత్తశుద్ధికి అద్దం పడుతోంది. రూ.2.90 కోట్ల వ్యయంతో గ్రామంలో రక్షిత మంచినీటి పథకాలు, సీసీ రోడ్లు, సచివాలయం, హెల్త్ సెంటర్ భవన నిర్మాణాలు, నాడు–నేడులో పాఠశాల అభివృద్ధి పనులను ప్రభుత్వం చేపట్టింది.

స్వచ్ఛమైన తాగునీరందించేలా..

గోదావరి చెంతనే ఉన్నా గుక్కెడు నీటి కోసం గ్రామంలోని మేడిచర్ల రోడ్డు ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వారి చిరకాల వాంఛను నెరవేరుస్తూ రూ.42 లక్షల వ్యయంతో 60 వేల లీటర్ల సామర్థ్యం గల రక్షిత మంచినీటి పథకం నిర్మాణం పూర్తి కావచ్చింది. త్వరలోనే ఈ పథకం ప్రారంభం కానుండగా వెయ్యి మంది జనాభా తాగునీటి అవసరాలు తీరనున్నాయి. పంచాయతీ కార్యాలయం వద్ద గత ప్రభుత్వంలో మొదలుపెట్టి నిలిచిపోయిన రక్షిత మంచినీటి పథకాన్ని సుమారు రూ.20 లక్షల వ్యయంతో ఈ ప్రభుత్వం పూర్తి చేసింది.

రోడ్లు.. అభివృద్ధి పనులు

- నాడు–నేడు పథకం కింద రూ.24 లక్షలతో ప్రభుత్వ పాఠశాల రూపురేఖలు మార్చడంతో పాటు హెల్త్ సెంటర్ భవన నిర్మాణం చేశారు.
- రూ.43.30 లక్షలతో గ్రామ సచివాలయం, రూ.21.50 లక్షలతో ఆర్‌బీకే భవన నిర్మాణాలు పూర్తి చేశారు.
- రూ.30 లక్షలతో గ్రామంలోని నాగమ్మ కాలనీ, దూళ్ల చెరువు గట్టు తదితర ప్రాంతాల్లో సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి పనులు చేపట్టారు.
- గత ఎన్నికల్లో తమ గ్రామం ఆదరించకపోయినా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దీర్ఘకాల సమస్యలు పరిష్కరించి గ్రామాన్ని అభివృద్ధి చేశారని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.
- వివక్ష చూపకుండా, రాజకీయాలు చేయకుండా అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తున్నారని అంటున్నారు.

ప్రగతికి సోపానం

- వివక్ష రహిత అభివృద్ధికి నిదర్శనం
- పేదరికమే ప్రామాణికంగా పథకాల అమలు
- సంక్షేమం, అభివృద్ధికి రూ.20.27 కోట్లు ఖర్చు
- రక్షిత మంచినీటి పథకాలు, రోడ్లు
- పార్టీలకతీతంగా సీఎం జగన్ అక్కున చేర్చుకున్నారంటున్న బాడవ గ్రామస్తులు



నాడు-నేడు కింద అభివృద్ధి చేసిన పాఠశాల



గ్రామ సచివాలయ భవనం


కుటుంబాలు	గ్రామం మొత్తం జనాభా	కాపులు	ఎస్సీ మాల	ఎస్సీ మాదిగ	బీసీ (ఎ)	బీసీ (బీ)
843	2,508	2,142	202	40	13	7

ప్రజలకు పథకాల లబ్ధి (డీబీటీ)

పథకం	లబ్ధిదారులు	సాయం (రూ.)
అమ్మ ఒడి	260	1,23,29,800
వైఎస్సార్ కాపునేస్తం	265	1,23,15,000
జగనన్న విద్యా దీవెన	122	37,42,742
జగనన్న వసతి దీవెన	92	16,53,610
వైఎస్సార్ రైతుభరోసా	277	1,27,53,500
పంటల బీమా	19	3,60,102
సున్నావడ్డీ పంట రుణాలు	158	2,42,182
ఇన్‌పుట్ సబ్సిడీ	21	1,33,515
వైఎస్సార్ పెన్షన్ కానుక	434	3,86,54,500
వైఎస్సార్ చేయూత	25	11,62,500
వైఎస్సార్ ఆసరా	565	2,60,71,654
వైఎస్సార్ సున్నావడ్డీ	558	39,26,363
వైఎస్సార్ ఈబీసీ నేస్తం	1	15,000
వైఎస్సార్ కల్యాణమస్తు	1	40,000
వైఎస్సార్ ఆరోగ్యశ్రీ	85	50,01,519
వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	59	3,74,750
హౌసింగ్ లబ్ధిదారులు	60	66,49,665
వైఎస్సార్ బీమా	6	7,30,000
వైఎస్సార్ వాహనమిత్ర	9	2,50,000
జగనన్న చేదోడు	1	30,000
కోవిడ్ సాయం	761	7,61,000
జగనన్న తోడు	92	40,599

నాన్ డీబీటీ రూపంలో..

పథకం	లబ్ధిదారులు	సాయం (రూ.)
ఇళ్ల స్థలాలు	77	1,89,42,000
జగనన్న విద్యాకానుక	152	10,79,504
విద్యార్థులకు ట్యాబులు	20	2,64,440
జగనన్న తోడు	123	22,90,137
జగనన్న గోరుముద్ద	182	17,04,004
సంపూర్ణ పోషణ	225	42,14,250
ఇంటింటికీ రేషన్	824	1,79,99,456



పూర్తికావచ్చిన ట్యాంకు నిర్మాణం

పార్టీలు చూడకుండా పథకాలు



పార్టీలు చూడకుండా ఈ ప్రభుత్వం అర్హులందరికీ పథకాలు అందజేస్తోంది. గృహ నిర్మాణ సాయం రూ.1.50 లక్షలతో సొంతింటి కలను సాకారం చేసుకున్నా. అమ్మ ఒడి పథకం కింద ఏటా రూ.15 వేల సాయం అందుతోంది. ఇటీవల రూ.2 వేలు వరద సాయం అందించారు. ఈ ప్రభుత్వం వచ్చాకే మేం నివసిస్తున్న ప్రాంతానికి రోడ్లు, వాటర్ పైపులైన్లు వేశారు.

– శిరిగినీడి శ్రీదేవి, బాడవ

గతంలో వేరే పార్టీకి పనిచేసినా..



గతంలో వేరే పార్టీకి పనిచేసినా జగనన్న ప్రభుత్వం మమ్మల్ని అన్నివిధాలా ఆదుకుంది. ఏటా అమ్మఒడి వస్తోంది. డ్వాక్రా రుణమాఫీ కింద ఆసరా డబ్బులు పడుతున్నాయి. తాగునీటి ఇబ్బందులు తీర్చేందుకు మా ప్రాంతంలో వాటర్ ట్యాంకు, పైపులైన్లు నిర్మాణం చేశారు. చాలాకాలం తర్వాత మా ప్రాంతానికి తాగునీటి సమస్య తీరుతుండటం చాలా ఆనందంగా ఉంది.

– ముత్యాల నాగదేవి, బాడవ

అనధికార లేఅవుట్లపై కొరడా

- జిల్లాలో గుర్తించినవి 1,625
- నిబంధనలు పాటించని రియల్టర్లు
- ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి
- ప్రత్యేక దృష్టి సారించిన అధికారులు
- చర్యలకు ఆదేశం





భీమవరం మండలంలో అనధికార లేఅవుట్, (ఇన్‌సెట్‌లో) నరసాపురం రూరల్‌లో పరిశీలిస్తున్న డీపీఓ

సాక్షి, భీమవరం: జిల్లాలో అనధికార లేఅవుట్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. ఇడా అనుమతులు లేకుండా కొందరు రియల్టర్లు నిబంధనలను కాలరాసి అడ్డగోలుగా లేఅవుట్లు వేసి ప్లాట్లు విక్రయిస్తున్నారు. గతంలో జిల్లాలో 1,478 అనధికార లేఅవుట్లు ఉండగా కొత్తగా 147 అనధికార లేఅవుట్లను అధికారులు గుర్తించారు. పట్టణాలతో పోలిస్తే గ్రామాల్లో భూముల ధరలు తక్కువగా ఉండటంతో పట్టణ శివార్లను ఆనుకుని ఉన్న గ్రామాల్లో లేఅవుట్లు వెలుస్తున్నాయి. వీటిపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది.

జిల్లాలోని పంచాయతీ పరిధిలో లేఅవుట్ వేసేందుకు ఏలూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఇడా) అనుమతి తప్పనిసరి. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు లేఅవుట్ విస్తీర్ణంలో 10 శాతం కామన్ సైట్‌ను పంచాయతీ పేరిట రిజిస్ట్రేషన్ చేయించాలి. 40 అడుగుల రోడ్లు వేసి డ్రెయిన్లు, విద్యుత్, తాగునీటి వసతి కల్పించాలి. అనుమతి కోసం ప్రభుత్వానికి నిర్ణీత ఫీజు చెల్లించాలి. నిబంధనలు పాటిస్తే ప్లాటు ధర పెరిగిపోతుందన్న ఉద్దేశంతో ఎక్కువ మంది రియల్టర్లు ఎలాంటి అనుమతులు లేకుండా, వసతులు కల్పించకుండా కేవలం 20 అడుగుల రోడ్లతో ప్లాట్లు విడదీసి విక్రయిస్తున్నారు. ఇలా ఫీజుల రూపంలో ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. అప్రూవల్ లేఅవుట్‌తో పోలిస్తే ప్లాట్ల ధరలు తక్కువకు ఉండటంతో ప్రజలు వీటిని కొనుగోలు చేసి మోసపోతున్నారు. అనధికార లేఅవుట్లలో పంచాయతీలు రోడ్లు, డ్రెయిన్లు, విద్యుత్ తదితర వసతులు కల్పించవు. ఈ ప్లాట్లలో భవన నిర్మాణానికి ప్లాన్ పొందాలంటే క్రమబద్ధీకరించుకోవాల్సి ఉంటుంది. దీంతో ఇబ్బందులు తప్పవని అధికారులు హెచ్చరిస్తున్నారు.

మండలం	అనధికార లేఅవుట్లు	మండలం	అనధికార లేఅవుట్లు
ఆకివీడు	35	ఆచంట	31
అత్తిలి	51	యలమంచిలి	43
భీమవరం	86	ఇరగవరం	75
కాళ్ల	113	మొగల్తూరు	38
పాలకోడేరు	185	నరసాపురం	103
పెంటపాడు	33	పాలకొల్లు	129
తాడేపల్లిగూడెం	206	పెనుగొండ	45
వీరవాసరం	121	పెనుమంట్ర	83
ఉండి	72	పోడూరు	59
గణపవరం	38	తణుకు	79

గూడెం మండలంలో అధికం

పశ్చిమగోదావరి జిల్లావ్యాప్తంగా 1,625 అనధికార లేఅవుట్లను అధికారులు గుర్తించారు. వీటిలో పాతవి 1,478 లేఅవుట్లు ఉండగా కొత్తగా వేసినవి 147 ఉన్నాయి. భీమవరం డివిజన్ పరిధిలో 940, నరసాపురం డివిజన్‌లో 685 ఉన్నాయి. లేఅవుట్ల విస్తీర్ణం సుమారు 3,800 ఎకరాల వరకు ఉంటుందని అంచనా. అత్యధికంగా తాడేపల్లిగూడెం మండలంలో 206 అనధికార లేవుట్లు ఉండగా పాలకోడేరు మండలంలో 183 ఉన్నాయి.

దృష్టి సారించిన అధికారులు

అనధికార లేఅవుట్లపై కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశాల మేరకు జిల్లా పంచాయతీ యంత్రాంగం దృష్టి సారించింది. ఇటీవల నరసాపురం రూరల్ మండలం సీతారామపురం సౌత్ పంచాయతీ పరిధిలో అనధికార లేఅవుట్లను జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) జీవీకే మల్లికార్జునరావు పరిశీలించి సంబంధిత యజమానులకు నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. జిల్లాలో గుర్తించిన అనధికార లేఅవుట్లలో తదుపరి చర్యలు తీసుకుంటున్నారు.

వసతులు కల్పించరు

అనధికార లేఅవుట్లలో రోడ్లు, మంచినీరు, విద్యుత్ తదితర వసతులను ప్రభుత్వం కల్పించదు. ప్రజలు ప్లాట్లు కొనుగోలు చేసేటప్పుడు సదరు లేఅవుట్‌కు అనుమతి ఉందో లేదో పంచాయతీలో సంప్రదించి తెలుసుకోవాలి. వాటిని క్రమబద్ధీకరించుకునేందుకు యజమానులు టౌన్ ప్లానింగ్ అధికారులను సంప్రదించాలి. అనధికార లేఅవుట్ల మంజూరుకు పంచాయతీ కార్యదర్శులకు ఎలాంటి అధికారాలు లేవు.

– జీవీకే మల్లికార్జునరావు, డీపీఓ

యోగి వేమన జయంతి



వేమన చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్

భీమవరం (ప్రకాశంచౌక్): తెలుగు జాతిని, తెలుగువారి కీర్తిని దశదిశలా తీసుకెళ్లిన మహాకవి యోగి వేమన అని కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్‌లో వేమన జయంతి వేడుకలు నిర్వహించారు. కలెక్టర్ ప్రశాంతి వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జేసీ ఎస్.రామసుందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవాలకు ఏర్పాట్లు

ఈనెల 26న జరిగే గణతంత్ర దినోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై ఆమె సమీక్షించారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ఏర్పాట్లు చేయాలన్నారు. కలెక్టరేట్ ఆనుకుని ఉన్న పోలీస్ పరేడ్ గ్రౌండ్‌ను సిద్ధం చేయాలన్నారు.

ఓటర్ల తుది జాబితాపై కసరత్తు

ఈనెల 22న ఓటర్ల తుది జాబితా ప్రకటన లోపు క్లయిమ్‌లను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని కలెక్టర్ ప్రశాంతి అధికారులను ఆదేశించారు. విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుంచి జరిగిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఆమె అధికారులతో ఇక్కడ సమావేశమయ్యారు. ఎన్నికల వరకు అధికారులంతా అత్యంత అప్రమత్తంగా, జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈఆర్‌ఓలు నూరు శాతం పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి మౌలిక వసతులు కల్పించాలన్నారు. చిన్నపాటి పొరపాట్లకు కూడా అవకాశమివ్వరాదన్నారు.

టీడీపీకి భారీ షాక్



ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన సాంబశివరావు

పెదవేగి: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ వైఎస్సార్‌సీపీలో చేరికలు నూతనోత్సాహాన్ని కలిగిస్తున్నాయి. పెదవేగి మండలం అమ్మపాలెం గ్రామ టీడీపీ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ కుమారుడు కొఠారు సాంబశివరావు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. వైఎస్సార్‌సీపీ రీజినల్ కో–ఆర్డినేటర్, ఎంపీ మిథున్‌రెడ్డి, దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. అబ్బయ్యచౌదరి నాయకత్వంలో దెందులూరులో జరుగుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్టు సాంబశివరావు చెప్పారు. జగనన్న పాలనలోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని, వచ్చే ఎన్నికల్లో అబ్బయ్యచౌదరి గెలుపు తథ్యమని అన్నారు. బీసీ నేత ఘంటా ప్రసాద్ ఉన్నారు.

క్లుప్తంగా

బాలికపై అత్యాచారం కేసులో జీవిత ఖైదు

ఏలూరు (టూటౌన్)/బుట్టాయగూడెం: మైనర్ బాలికపై అత్యాచారం చేసిన కేసులో నేరం రుజువు కావడంతో ముద్దాయికి జీవిత ఖైదు, రూ.5వేలు జరిమానా విధించారు. ఈ కేసులో బాధిత బాలికకు రూ.3 లక్షలు పరిహారం చెల్లించాల్సిందిగా ఏలూరు పోస్కో కోర్టు జడ్జి యస్. ఉమాసునంద శుక్రవారం తీర్పు వెలువరించారు. బుట్టాయగూడెం మండలంలో కొవ్వాడ గ్రామానికి చెందిన కుంజా సోమరాజు నూతురామన్న జెడ్పీ హైస్కూల్‌లో పీఈటీగా పని చేసేవాడు 2014లో ఆ పాఠశాలలోని బాలికకు కొత్త పుస్తకాలను ఇస్తానని రూమ్‌లోకి తీసుకెళ్లి అత్యాచారానికి ఒడిగట్టాడు. అయితే కొన్ని రోజులకు బాలికకు అనారోగ్యంగా ఉండడంతో తల్లిదండ్రులు వైద్య పరీక్షలు చేయించగా గర్భవతి అని తేలింది. దీంతో పీఈటీపై చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆశ్రయించారు. 2014, జనవరి 22న ముద్దాయిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో కోర్టులో ప్రాసిక్యూషన్ తరుపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డీవీ రామాంజనేయులు సాక్షులకు సంబంధించిన సాక్ష్యాలను కోర్టుకు నివేదించారు. దీనిపై జడ్జి ముద్దాయికి జీవిత ఖైదు, రూ.5వేలు జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.

శంకరాచార్య విగ్రహం నెలకొల్పాలి

ఏలూరు (ఆర్ఆర్‌పేట): రాష్ట్రంలో సమతకు చిహ్నంగా ప్రభుత్వం అంబేడ్కర్ విగ్రహం నెలకొల్పడం ఆహ్వానించదగిన పరిణామమని, అలాగే రాష్ట్రంలో అనేక సామాజిక వర్గాలకు పూజ్యనీయుడైన ఆదిశంకరాచార్యుని విగ్రహాన్ని కూడా నెలకొల్పి ఆయా వర్గాలకు కూడా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దగ్గర కావాలని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు సత్యవాడ దుర్గా ప్రసాద్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో చినజీయర్ స్వామి రామానుజ విగ్రహం నెలకొల్పి ఆ రాష్ట్రానికి ఆదర్శప్రాయుడయ్యారని, ఆంధ్రప్రదేశ్‌లో ఆదిశంకరాచార్యుల విగ్రహాన్ని నెలకొల్పాలని కోరారు. ముఖ్యమంత్రి జగన్ ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.

అక్కరకు వస్తున్న ఆసరా

- డ్వాక్రా మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం చేయూత
- 23న ఆసరా 4వ విడత నిధుల విడుదలకు కసరత్తు
- జిల్లాలో 3.50 లక్షల మందికి రూ.337.34 కోట్ల లబ్ధి
- ఇప్పటివరకు రుణమాఫీ మొత్తం రూ.1377.16 కోట్లు



నూజివీడులో మూడో విడత ఆసరా కార్యక్రమంలో పాల్గొన్న డ్వాక్రా మహిళలు (ఫైల్)

ఏలూరు (టూటౌన్): ఎన్నికలకు ముందు డ్వాక్రా మహిళలు బ్యాంకులకు చెల్లించాల్సిన రుణ మొత్తాన్ని తాను అధికారంలోకి వచ్చిన వెంటనే విడతల వారీగా పూర్తిగా మాఫీ చేస్తానని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీని వంద శాతం నిలబెట్టుకున్నారంటూ జిల్లాలోని డ్వాక్రా మహిళలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా ఇప్పటికే మూడు విడతల ద్వారా ప్రభుత్వం రుణమాఫీ మొత్తాలను మహిళల బ్యాంక్ ఖాతాలకు నేరుగా జమ చేసింది. తాజాగా ఈ నెల 23న సీఎం వైఎస్ జగన్ ఆసరా నాలుగో విడత నిధులను విడుదల చేయనుండటంపై సంతోషం వెల్లిబుచ్చుతున్నారు. ఇప్పటికే మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ఆసరా, చేయూత, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం, సున్నా వడ్డీ, అమ్మ ఒడి వంటి పథకాల ద్వారా మహిళలకు ఆర్థిక సహకారం అందిస్తూ మహిళా సాధికారత సాధించే విధంగా కృషి చేస్తోందని జిల్లాలోని మహిళా లోకం సీఎం వైఎస్ జగన్‌కు నీరాజనాలు పడుతోంది. ఇప్పటికే మూడు విడతల్లో జిల్లాలోని మహిళలకు ఆసరా పథకం ద్వారా రూ.1,039.82 కోట్లు అందించారు. తాజాగా నాలుగో విడతలో జిల్లాలోని 36,934 గ్రూపులకు చెందిన 3.50 లక్షల మందికి రూ.337.34 కోట్ల నిధులను అందజేయనున్నారు. మొత్తం వైఎస్సార్ ఆసరా పథకంలో జిల్లా వ్యాప్తంగా 3.50 లక్షల మందికి పైగా మహిళలకు రూ.1377.16 కోట్ల రుణమాఫీ ప్రయోజనం చేకూరింది. ఇంత పెద్ద మొత్తంలో మహిళల ఖాతాలకు అందించడంపై జిల్లాలోని డ్వాక్రా సంఘాల సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

జిల్లాలో రూ.1377.16 కోట్ల రుణ మాఫీ

ఏలూరు జిల్లా పరిధిలోని 28 మండలాలు, ఏలూరు అర్బన్ పరిధిలో మొత్తం 36,949 డ్వాక్రా సంఘాల్లోని 3,69,490 మంది మహిళలకు రూ.1377.16 కోట్ల మేరకు రుణమాఫీ జరిగింది. ఆసరా మొదటి విడతలో జిల్లాలోని 36,823 గ్రూపులకు రూ.345.56 కోట్లు, రెండో విడతలో 36,944 గ్రూపులకు రూ.347.92 కోట్లు, మూడో విడతలో 36,956 గ్రూపులకు రూ.346.34 కోట్లు ఇప్పటివరకు అందించగా, తాజాగా ఆసరా నాలుగో విడతలో 36,934 గ్రూపులకు రూ.337.34 కోట్ల మేర లబ్ధి అందనుంది.



ఏలూరులో ఓ డ్వాక్రా గ్రూపు సమావేశంలో చర్చిస్తున్న మహిళలు

ఆసరా 4వ విడత నిధులు విడుదల ఇలా..

నియోజకవర్గం	గ్రూపుల సంఖ్య	సభ్యులు	విడుదల కానున్న మొత్తం (రూ.కోట్లలో)
చింతలపూడి	5,962	51,660	66.46
దెందులూరు	6,620	59,474	62.60
ఏలూరు	1,183	11,420	8.90
గోపాలపురం (ద్వారకాతిరుమల)	1,524	15,251	16.09
కైకలూరు	5,181	53,141	46.73
నూజివీడు	5,108	48,754	46.75
పోలవరం	6,200	70,416	44.18
ఉంగుటూరు	5,156	43,705	45.63
మొత్తం	36,934	3,53,821	337.34

సీఎం ఇచ్చిన మాట నెరవేర్చారు



ఇచ్చిన మాట ప్రకారం డ్వాక్రా సంఘాలకు రుణమాఫీ సొమ్మును ఆసరా పథకం పేరుతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి క్రమం తప్పకుండా అందిస్తున్నారు. ఇప్పటికే మూడు విడతలుగా ఆసరా పథకంలో సొమ్ములు అందించారు. ఆసరా సొమ్ము మాకు ఎంతో అక్కరకు రావడం సంతోషదాయకంగా ఉంది. డ్వాక్రా మహిళలు సీఎం వైఎస్ జగన్‌కు ఎంతో రుణపడి ఉంటాం. – బెజవాడ నాగశ్రీ పద్మజ, పోతునూరు, దెందులూరు మండలం

3 విడతల్లో రూ.42 వేల లబ్ధి



ఎన్నికల ముందు పాదయాత్రలో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలబెట్టుకుంటున్నారు. బ్యాంకు లింకేజీ రుణాలు, స్త్రీనిధి, ఆసరా, అమ్మ ఒడి, సున్నా వడ్డీ పథకాల ద్వారా అందిస్తున్న చేయూతతో ఆర్థిక పరిపుష్టి సాధించగలుగుతున్నాం. ఆసరా మూడు విడతల్లో రూ.14 వేలు చొప్పున రూ.42 వేల వరకు నాకు లబ్ధి చేకూరింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు కృతజ్ఞతలు. – చేబోయిన చంద్రిక, పోతునూరు, దెందులూరు మండలం

మహిళల ఆర్థిక పరిపుష్టికి దోహదం



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 23న ఆసరా పథకం నాలుగో విడత నిధులను విడుదల చేయనున్నారు. దీంతో ఎన్నికలకు ముందు డ్వాక్రా సంఘాలకు ఉన్న బ్యాంకు రుణాలు మొత్తం మాఫీ చేసిన సొమ్మును మహిళల ఖాతాలకు జమ చేసినట్లు అవుతుంది. డీఆర్‌డీఏ, మెప్మా పరిధిలో ఆసరా పథకంలో రూ.1,386.98 కోట్లు లబ్ధి చేకూరింది. ప్రభుత్వ పథకాల ద్వారా మహిళలు ఆర్థిక పరిపుష్టి సాధిస్తున్నారు. – ఆర్.విజయరాజు, డీఆర్‌డీఏ పీడీ, ఏలూరు

ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులకు జరిమానా

భీమవరం(ప్రకాశం చౌక్): సంక్రాంతి పండగ పేరట ప్రయాణికుల నుంచి అధిక చార్జీలు వసూళ్లు చేసిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల యాజమాన్యంపై జిల్లా రవాణా శాఖ అధికారులు కొరడా ఝుళిపించారు. జిల్లా రవాణా శాఖ అధికారి టి.ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో గత వారం రోజులుగా చేపట్టిన దాడులల్లో మొత్తం 59 ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులకు జరిమానా విధించారు. శుక్రవారం జిల్లా రవాణా శాఖాధికారి ఉమామహేశ్వరరావు తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ సంక్రాంతి పండగకు రాకపోకలు సాగించే ప్రయాణికుల వద్ద నుంచి అధిక చార్జీలు వసూళ్లు చేస్తున్న, నిబంధనలు అతిక్రమించి నడుపుతున్న ప్రైవేట్ బస్సులపై నిఘా పెట్టామన్నారు. మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లను రెండు టీమ్‌లగా ఏర్పాటు చేసి భీమవరం, తాడేపల్లి గూడెం ప్రాంతాల్లో తనిఖీలు చేయించామన్నారు. ఈ తనిఖీల్లో మొదటి 49 బస్సులకు రూ.5 వేలు చొప్పున జరిమాన విధించగా తాజాగా గురువారం రాత్రి కూడా తనిఖీలు నిర్వహించి మరో 10 ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులకు జరిమానా విధించామన్నారు. మొత్తం 59 బస్సులపై జరిమానా, కేసులు నమోదు చేయగా ఒక బస్సును సీజ్ చేశామన్నారు. పండుగలు పేరిట ప్రయాణికుల వద్ద నుంచి అధిక చార్జీలు వసూళ్లు చేసే ట్రావెల్స్ బస్సులపై చర్యలు కఠినంగా ఉంటాయని ఉమామహేశ్వరరావు హెచ్చరించారు..



టి.ఉమామహేశ్వరరావు

తణుకులో క్యాన్సర్ టెక్నాలజీ సొల్యూషన్స్ విభాగం ఏర్పాటు



క్యాన్సర్ కేర్ సొల్యూషన్స్ విభాగాన్ని ప్రారంభిస్తున్న డీసీహెచ్ఎస్ సూర్యనారాయణ

తణుకు అర్బన్: క్యాన్సర్ రోగుల సౌకర్యార్థం తణుకు జిల్లా కేంద్ర ఆస్పత్రిలో ఏర్పాటుచేసిన క్యాన్సర్ కేర్ డెలివరీ టెక్నాలజీ సొల్యూషన్స్ విభాగాన్ని వినియోగించుకోవాలని విశాఖపట్నానికి చెందిన హోమీ బాబా క్యాన్సర్ హాస్పటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ ఉమేష్ మహంత్ షెట్టి అన్నారు. తణుకు జిల్లా కేంద్ర ఆస్పత్రిలో శుక్రవారం నవ్య కేర్ నెట్‌వర్క్ ప్రైవేట్ లిమిటెడ్, టాటా మెమోరియల్ సెంటర్, నేషనల్ క్యాన్సర్ గ్రిడ్ సంయుక్త ఆధ్వర్యంలో స్ట్రెంగ్తెనింగ్ క్యాన్సర్ కేర్ డెలివరీ ఇన్ ఆంధ్రప్రదేశ్ త్రూ టెక్నాలజీ సొల్యూషన్స్ విభాగాన్ని డీసీహెచ్ఎస్ డాక్టర్ పి.సూర్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ షెట్టి మాట్లాడుతూ క్యాన్సర్ రోగులు తణుకు జిల్లా కేంద్ర ఆస్పత్రిలో అందుబాటులోకి వచ్చిన విభాగంలో నమోదు చేసుకుని తద్వారా కాకినాడ, విశాఖపట్నం ఆస్పత్రుల్లో క్యాన్సర్ వైద్యసేవలను ఉచితంగా పొందవచ్చన్నారు. ముఖ్యంగా క్యాన్సర్ రోగికి ఈ ఆన్‌లైన్ సేవల ద్వారా డబ్బు ఖర్చు, దూర ప్రాంతాలకు తిరిగే పని లేకుండా మనోధైర్యంతో ఉచిత వైద్యం పొందవచ్చని పేర్కొన్నారు. ఈ విభాగంలో రోగి వివరాలకు సాంకేతికను జోడించడం ద్వారా రోగి స్థితిగతులతోపాటు ఏ రకమైన సేవలు ఏ ప్రాంతంలో పొందవచ్చో? తెలిపే సదవకాశం ఉందని చెప్పారు. అంతేకాకుండా ప్రతి శుక్రవారం ఆస్పత్రిలో క్యాన్సర్ రోగులకు వైద్యసేవలు, సూచనలు అందిస్తారని పేర్కొన్నారు.

రూ. 600 కోట్లతో ప్రత్యేక చర్యలు

క్యాన్సర్ రోగులకు అధునాతన పరికరాలతో అత్యున్నత వైద్యసేవలు ఉచితంగా అందించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుందని కాకినాడ జీజీహెచ్ రేడియోథెరపిస్ట్ హెచ్ఓడీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ అంకాలజీ డాక్టర్ శ్రీనివాసన్, కాంప్రహెన్సివ్ క్యాన్సర్ కేర్ రాష్ట్ర నోడల్ ఆఫీసర్ డాక్టర్ రమేష్‌బాబు అన్నారు. ఇందుకోసం వైఎస్సార్ ఆరోగ్యశ్రీలో భాగంగా ఇప్పుడు అన్ లిమిటెడ్ క్యాన్సర్ ఉచిత వైద్యసేవలకు రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడా లేని విధంగా రూ. 600 కోట్లు వెచ్చించినట్లు చెప్పారు. క్యాన్సర్ రోగులు గతంలో మాదిరిగా అన్నిచోట్లకు తిరిగి వైద్యం చేయించుకునే అవసరం లేదని రోగికి ఏ పరీక్షలు అవసరం, ఏ హాస్పటల్‌కి వెళ్లాలనేది ఆన్‌లైన్‌లో రోగి వివరాలు పొందుపరచడం ద్వారా క్షుణ్ణంగా తెలుస్తాయని అన్నారు. ఆస్పత్రి ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ వెలగల అరుణ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ఆస్పత్రి వైద్యులు డాక్టర్ సాయిబాలాజీ, డాక్టర్ రఘువీర్, డాక్టర్ శ్రీలక్ష్మి, డాక్టర్ రాజరాజేశ్వరి, డాక్టర్ ఉషారాణి, సేఫ్‌కేర్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ సుంకవల్లి రామకృష్ణ, రేడియోగ్రాఫర్ వైవీఎస్‌బీ రాయుడు పాల్గొన్నారు.

నేడు జవహర్ నవోదయ అర్హత పరీక్ష

నూజివీడు: పట్టణంలోని ఎస్ఆర్ఆర్ హైస్కూల్‌లో జవహర్ నవోదయ అర్హత పరీక్ష రాసేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు హెచ్ఎం బి.హేమలత శుక్రవారం తెలిపారు. ప్రవేశ పరీక్షను 316 మంది రాయనున్నారని, వీరికి 14 గదులను కేటాయించి 15 మంది ఇన్విజిలేటర్లను నియమించామన్నారు. ప్రవేశ పరీక్ష ఉదయం 11.30 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 1.30 గంటలకు ముగుస్తుందన్నారు. ప్రవేశ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు అరగంట ముందుగానే పరీక్ష కేంద్రం వద్దకు చేరుకోవాలని కోరారు.

ముగిసిన చెడుగుడు పోటీలు



విజేతకు మెమెంటో, నగదు పారితోషికం అందజేస్తున్న దృశ్యం

తాడేపల్లిగూడెం రూరల్: మండలంలోని ఉప్పరగూడెం గ్రామంలో సంక్రాంతిని పురస్కరించుకుని రాష్ట్ర స్థాయి చెడుగుడు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలు గురువారం రాత్రి ముగిశాయి. విజేతల వివరాలను శుక్రవారం సర్పంచ్ దండే కనకబాబు వెల్లడించారు. ఏలూరు బ్రదర్స్ గ్రూపు (ప్రథమం), తన్విక్ కోహ్లీ టీమ్ (ద్వితీయ), నెల్లూరు టీమ్ (తృతీయ), ఉప్పరగూడెం ఎంవీఆర్ టీమ్ (నాలుగో), భీమవరం టీమ్ (ఐదో) విజేతలుగా నిలిచాయని వివరించారు. ఈ సందర్భంగా విజేతలైన టీమ్‌లకు నగదు బహుమతులను అందజేశారు.

పోక్సో కేసులో ముద్దాయికి పదేళ్ల జైలు

ఏలూరు (టూటౌన్): పోక్సో కేసులో ముద్దాయికి 10 సంవత్సరాలు జైలు శిక్ష, రూ.5 వేలు జరిమానా విధించడంతో పాటు బాధిత మహిళలకు రూ.2 లక్షలు పరిహారం ఇవ్వాల్సిందిగా ఏలూరు పోక్సో స్పెషల్ కోర్టు జడ్జి ఎస్.ఉమా సునంద శుక్రవారం తీర్పునిచ్చారు. ఉంగుటూరు మండలం సుబ్బారాయుడుపేటకు చెందిన ఈడుపల్లి వెంకట దుర్గాప్రసాద్ అలియాస్ సాయి (20) 2018 ఆగస్టు 28న లో అదే గ్రామానికి చెందిన పరిచయస్తుల బాలికపై ఆడుకునే నెపంతో డాబాపైకి తీసుకెళ్లి అత్యాచారయత్నం చేశాడు. ఆ సమయంలో బాలిక ఏడవడంతో ఆమె తల్లి డాబాపైకి వెళ్లి కేకలు వేయడంతో అక్కడ నుంచి పరారయ్యాడు. ఘటనపై బాలిక తల్లి పోలీసులను ఆశ్రయించడంతో కేసు నమోదు చేసి నిందితుడి అరెస్ట్ చేశారు. ఈ కేసులో నేరం రుజువుకావడంతో నిందితుడికి శిక్ష విధించారు.

ఎన్నికల విధుల నుంచి మినహాయింపునివ్వాలి

ఏలూరు (ఆర్ఆర్‌పేట): త్వరలో నిర్వహించే ఆంధ్రప్రదేశ్ శాసన సభ, లోక్‌సభ ఎన్నికలకు సంబంధించిన విధుల నుంచి 55 సంవత్సరాల వయసు పైబడిన ఉద్యోగులకు మినహాయింపు ఇవ్వాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు లిఖితపూర్వకంగా విజ్ఞప్తి చేసినట్లు పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు పువ్వుల ఆంజనేయులు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. గర్భిణులు, బాలింతలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారికి, దివ్యాంగులకు ఎన్నికల విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరామని వివరించారు. ఎన్నికల విధులకు సంబంధించిన ఉత్తర్వులు వెలువడక ముందే మినహాయింపు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

హత్యాయత్నంపై కేసు నమోదు

భీమవరం: జేసీబీతో స్థలాన్ని చదును చేస్తుండగా ఈ స్థలం నాదంటూ తనపై యర్రగోపు వెంకటేశ్వరరావు పెట్రోల్ పోసి నిప్పు అంటించాడని జేసీబీ డ్రైవర్ పితాని అయ్యప్ప పోలీసులను ఆశ్రయించాడు. పట్టణంలోని సుంకర పద్దయ్య వీధిలో జయరాం అనే వ్యక్తికి చెందిన స్థలాన్ని చదును చేస్తుండగా గురువారం రాత్రి ఈ సంఘటన చోటు చేసుకుంది. బాధితుడు పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని హత్యాయత్నంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వెంకటేశ్వరరావు తెలిపారు.

జాతీయ సదస్సులో మెరిసిన భీమడోలు గ్రామ పంచాయతీ

- అరుదైన గౌరవాన్ని దక్కించుకున్న సర్పంచ్ పాము సునీతామాన్‌సింగ్



తిరుపతిలో సర్పంచ్ పాము సునీతామాన్‌సింగ్‌ను సత్కరిస్తున్న రాష్ట్రం, ఇతర రాష్ట్రాల ప్రతినిధులు

భీమడోలు/ ఏలూరు(మెట్రో): తిరుపతిలోని పద్మావతి యూనివర్సిటీలో నిర్వహిస్తున్న జాతీయ వర్క్‌షాపులో రెండో రోజైన శుక్రవారం భీమడోలు గ్రామ పంచాయతీ మెరిసి అరుదైన గౌరవాన్ని దక్కించుకుంది. తిరుపతిలో జరుగుతన్న జాతీయ వర్క్‌షాపులో ఆరోగ్యవంతమైన గ్రామ పంచాయతీలో ఉత్తమ సేవలందించిన గ్రామ సర్పంచ్ పాము సునీతమాన్‌సింగ్‌ను జాతీయ స్థాయి ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. తిరుపతిలో ఈ నెల 18 నుంచి 20 వరకు నిర్వహిస్తున్న జాతీయ స్థాయి సదస్సుకు రాష్ట్రస్థాయిలో భీమడోలు పంచాయతీ ఎంపికై ంది. ఈ నేపథ్యంలో డీపీఓ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ బృందం గ్రామ పంచాయతీ అంశంపై చేసిన వీడియో ప్రదర్శన ఆహుతులను అబ్బురపర్చి ప్రశంసలు అందుకుంది. జిల్లాలో హెల్తీ విలేజ్ అనే అంశంపై ప్రజారోగ్య విషయంలో పంచాయతీ సర్పంచ్ పాము సునీతా మాన్‌సింగ్ చేస్తున కార్యక్రమాలను డీపీఓ బృందం లఘు చిత్రం తయారు చేసి తిరుపతిలో జరిగిన జాతీయ స్థాయి సదస్సులో ప్రదర్శించింది. ఈ సందర్భంగా సర్పంచ్ పాము సునీతామాన్‌సింగ్‌ను, ఆ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి డాక్టర్ బి.రాజశేఖర్, కమిషనర్ సూర్యకుమారి, ఆయా రాష్ట్రాల ప్రతినిధులు దుశ్శాలతో ఘనంగా సత్కరించారు. అలాగే రాష్ట్రం నుంచి కమ్యూనికేబుల్ అండ్ నాన్ కమ్యూనికేబుల్ వ్యాధుల నివారణకు గ్రామ పంచాయతీ తీసుకోవాల్సిన చర్యలపై డీపీఎఓ ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అందర్ని ఆకట్టుకుని ప్రశంసలు అందుకుంది. ఈ సదస్సులో జిల్లా డీఎల్‌పీవో చంద్రశేఖర్, ఎంపీడీఓ బండి ప్రణవి, ఈఓపీఆర్‌డీ ఏ.సుందరి, కార్యదర్శి నందేటి ఠాగూర్ పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం స్వాధీనం

భీమడోలు: ప్రజా పంపిణీ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ఓ వాహనాన్ని శుక్రవారం సివిల్ సప్లయిస్ అధికారులు పట్టుకున్నారు. వాహనంతో పాటు రూ.1,57,200లు విలువ చేసే 64 బస్తాల్లోని 3930 కేజీల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. భీమడోలు సీఎస్‌డీటీ ఎ.మాధవరావుకు వచ్చిన సమాచారం మేరకు పోలసానిపల్లి ఫ్లైఓవర్ కిందభాగం వద్ద తన సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఖమ్మం జిల్లాలోని పెనుబల్లి మండలం లంకపల్లికి చెందిన నీలాల భవానీ ప్రసాద్ ద్వారకాతిరుమల మండలం పంగిడిగూడెంలో అక్రమంగా 3930 కేజీల బియ్యాన్ని కొనుగోలు చేశాడు. ఆ బియ్యాన్ని రాజమండ్రికి తరలించేందుకు తూర్పుగోదావరి జిల్లా కిర్లంపూడి మండలంలోని సింహాద్రిపురంలోని ఎం.నాగమురళీకి చెందిన బడా దోస్త్ వాహనాన్ని కిరాయికి మాట్లాడుకున్నాడు. అదే గ్రామానికి చెందిన ఎం.వరహాలు ఆ వాహనానికి తాత్కాలిక డ్రైవర్‌గా మాట్లాడుకున్నాడు. ఈ వాహనంలో 64 బస్తాల్లో 3930 కేజీల బియ్యాన్ని పంగిడిగూడెం నుంచి రాజమండ్రికి తరలిస్తుండగా మార్గమధ్యమైన పోలసానిపల్లి వద్ద తనిఖీలు చేస్తుండగా బియ్యాన్ని తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్నారు. వాహనానికి నెంబర్ ప్లేటు లేకపోవడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకపోవడం, వాహన డ్రైవర్ మైనర్‌గా ఉండడంతో అనుమానం వచ్చిన సీఎస్‌డీటీ ఏ.మాధవరావు రికార్డులను చెక్ చేస్తుండగా అతని వద్ద ఎటువంటి ఆధారాలు లేకపోవడంతో రూ.6,57,200ల విలువైన వాహనంతో పాటు బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఆ ముగ్గురిపై 6ఏ కేసు, 7(1) కేసులను సీఎస్‌డీటీ నమోదు చేశారు. బియ్యాన్ని సూరప్పగూడెంలో డీలర్‌కు అప్పగించారు.



స్వాధీనం చేసుకున్న వ్యాన్, నిందితులతో అధికారులు

ప్రేమోన్మాదికి రిమాండ్

ఉండి: మండలంలోని ఉప్పులూరులో యువతి, ఆమె తల్లిపై ఈ నెల 16న కొడవలితో దాడి చేసి గాయపరచిన కేసులో ముద్దాయి అయిన కొణతం వెంకటకేశవ శివ సుబ్రహ్మణ్యాన్ని పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. ముద్దాయిని భీమవరం సెకండ్ అడిషినల్ జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టుకు తరలించగా న్యాయమూర్తి ధనరాజు ముద్దాయికి 14 రోజుల రిమాండ్ విధించినట్లు ఆకివీడు రూరల్ సీఐ కె.సత్యనారాయణ తెలిపారు.

విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా రొక్కాల

తాడేపల్లిగూడెం (టీఓసీ): విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సబ్ డివిజనల్ సభ్యుడిగా తాడేపల్లిగూడేనికి చెందిన, ఆదర్శ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు రొక్కాల నాగబుజ్జిని ఏపీ ప్రభుత్వం నియమించింది. ఆర్డీఓ కె.చెన్నయ్య శుక్రవారం తాడేపల్లిగూడెంలో ప్రభుత్వ ఉత్తర్వులను రొక్కాలకు అందజేశారు. నాగబుజ్జి మాట్లాడుతూ ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు.

సెలవుల్లో పాఠశాలలు తెరిస్తే చర్యలు

తణుకు అర్బన్: సంక్రాంతి పండుగ సెలవుల్లో పాఠశాలలు తెరిస్తే సదరు యాజమాన్యాలపై శాఖాపర చర్యలు తీసుకుంటామని డీఈఓ ఆర్‌వీ రమణ తెలిపారు. సంక్రాంతి పండుగ సెలవులను ప్రభుత్వం ఈనెల 21 వరకూ పొడిగించిందని తిరిగి ఈనెల 22న పాఠశాలలు పునఃప్రారంభించాల్సి ఉంటుందని తెలిపారు. కానీ తణుకు ప్రాంతంలో కొన్ని పాఠశాలలు శుక్రవారం యథావిధిగా నడిచాయనే ఫిర్యాదులు వచ్చాయని, ఆ పాఠశాలలపై విచారణ జరిపించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

క్లుప్తంగా

సీఎంను కలిసిన రఘురాం



సీఎంను కలిసిన అప్పడా వైస్‌చైర్మన్ వడ్డి రఘురాం

తాడేపల్లిగూడెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో అప్పడా వైస్‌చైర్మన్ వడ్డి రఘురాం శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రోటోకాల్ నుంచి క్యాబినెట్ మినిస్టర్ హోదాను ఇచ్చినందుకు రఘురాం సీఎంకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

తెలుగు సాహిత్య వెలుగు రేఖ యోగి వేమన



ఉద్యానవర్సిటీలో యోగి వేమన జయంతి

తాడేపల్లిగూడెం: అర్థమయ్యేలా పద్యాలు చెప్పి, ప్రజలను మెప్పించిన యోగి వేమన తెలుగు సాహిత్య వెలుగు రేఖ అని పలువురు వక్తలు కొనియాడారు. ఉద్యానవర్సిటీ పరిపాలనా భవనంలో శుక్రవారం జరిగిన వేమన జయంతి వేడుకల్లో వేమన గురించి పలువురు వక్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో డీన్ ఆఫ్ పీజీ స్టడీస్ ఎస్.సూర్యకుమారి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డి.వెంకటస్వామి, ఈఈ మల్లికార్జునరావు, జాయింట్ రిజిస్ట్రార్ ఆనంద బాబు, ఈఈ చిరంజీవి పాల్గొన్నారు.

ఆర్టీసీలో ప్రయాణం సురక్షితం



లక్కీ డ్రాలో బహుమతి అందుకుంటున్న ప్రయాణికురాలు

తాడేపల్లిగూడెం (టీఓసీ): ఆర్టీసీలో ప్రయాణం సురక్షితమని ఆర్టీసీ డిపో మేనేజర్ యేలూరి సత్యనారాయణ మూర్తి పేర్కొన్నారు. జంగారెడ్డిగూడెం, ఆచంట, గణపవరం–భీమవరం రూట్లల్లో లక్కీడిప్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శుక్రవారం డిపో మేనేజర్ తెలిపారు. వక్తలు మాట్లాడుతూ ఆర్టీసీ ద్వారా సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవచ్చునని, ఆర్టీసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్గోలో సరుక భద్రత ఉంటుందని చెప్పారు. ఆర్టీసీ సేవలను ప్రజలకు వినియోగించుకోవాలన్నారు. అనంతరం విజేతలైన ప్రయాణికులకు జీవీ మాల్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ సుధారాణి, పీఆర్ఓ విజయ్‌కుమార్, డీఎంఈ మాధవ్, ఆర్టీసీ అధికారులు, సిబ్బంది, ప్రయాణికులు, తదితరులు పాల్గొన్నారు.

వీరంపాలెంలో ఉచిత పశువైద్య శిబిరం



వీరంపాలెం గ్రామంలో పశువైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

తాడేపల్లిగూడెం రూరల్: జాతీయ సేవా పథకంలో భాగంగా శుక్రవారం మండలంలోని వీరంపాలెం గ్రామంలో వ్యవసాయ కళాశాల (రాజమహేంద్రవరం) ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టింపాలెం పశువైద్యశాల వైద్యుడు విజయ్‌కుమార్ మాట్లాడుతూ పశువుల పెంపకం, డెయిరీల నిర్వహణకు ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలను వివరించి, భవిష్యత్‌లో విద్యార్థులు ఇటువంటి వ్యవసాయాధారిత రంగాలపై విద్యార్థులు ఆసక్తి పెంచుకోవాలన్నారు. అనంతరం పాడి పశువులకు వైద్య సేవలందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ పి.అమ్మాజీ, డాక్టర్ జి.రమేష్, డాక్టర్ సీహెచ్.సునీత తదితరులు పాల్గొన్నారు.

కోర్టు క్యాలెండర్ ఆవిష్కరణ



కోర్టు క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

భీమవరం: కోర్టు క్యాలెండర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కక్షిదారులు, పోలీసులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ఐఏఎల్ (భారత న్యాయ వాదుల సంఘం) రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెల్లబోయిన రంగారావు అన్నారు. భీమవరంలో 2024 కోర్టు క్యాలెండర్‌ను శుక్రవారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కోర్టు, ఎంగేజ్మెంట్ సెలవులు తదితర అంశాలు అందరికీ ఉపయుక్తంగా ఉంటాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐఏఎల్ జిల్లా కార్యదర్శి ఏలేటి న్యూటన్, సమితి సభ్యులు వైవీ ఆనంద్, ఎస్ మాణిక్యాలరావు సాగర్, కె.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పల్లె ఆరోగ్యానికి భరోసా

- గ్రామాల్లో వైఎస్సార్ హెల్త్‌క్లినిక్‌లు
- ఫ్యామిలీ డాక్టర్‌తో ఇంటింటికీ వైద్య సేవలు
- ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట



గూడెం ఏరియా ఆసుపత్రిలో చిన్నారులకు వైద్యపరీక్షలు చేస్తున్న ఏరియా ఆసుపత్రి వైద్యులు

పెంటపాడు: గతంలో మెరుగైన వైద్య సేవల కోసం గ్రామీణ ప్రజలు పట్టణాలకు వెళ్లాల్సిన దుస్థితి. ఆర్థికస్థోమత లేనివారు చికిత్స చేయించుకోలేక మంచానికే పరిమితమయ్యేవారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత వైద్యరంగానికి పెద్ద పీట వేసింది. గ్రామీణ ప్రజలకు మెరుగైన నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లను అందుకు బాటులోకి తీసుకువచ్చింది. 104,108 వాహనాలు వెళ్లని గ్రామాల్లో కూడా నేడు ప్రజలకు చికిత్సలు అందుతున్నాయి. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌తో ఆస్పత్రికి వెళ్లలని రోగుల ఇళ్ల వద్దకే డాక్టర్లు వెళ్లి వైద్య సేవలు అందజేస్తున్నారు. గూడెం నియోజకవర్గంలో వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌ల ఏర్పాటుతో ప్రజలకు మెరుగైన వైద్యం అందుతోంది. భవనాలు ప్రారంభించి సేవలు పూర్తిస్థాయిలో అందజేస్తున్నారు. మిగిలిన చోట్ల అందుబాటులో ఉన్న భవనాల్లో వైద్య సేవలు అందిస్తున్నారు.

2500మందికి ఒక సెంటర్

ప్రతి 2,500 మంది జనాభాకు ఒక హెల్త్ సెంటర్ చొప్పున నూతన భవన నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. ఇందులో వైద్య సిబ్బందినిత్యం అందుబాటులో ఉంటున్నారు. హెల్త్ సెంటర్‌లోఒక ఎంఎల్‌హెచ్‌పీతోపాటు ఏఎన్ఎం, ఆశ వర్కర్‌ఉండి సేవలందిస్తారు.

ఇంటి వద్దకే వైద్యం

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అమలు చేసిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో ఇంటి వద్దకే వైద్యం అందుతోంది. ప్రతి గ్రామాన్ని నెలలో రెండు సార్లు వైద్యం, సందర్శించి ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఓపీ చూస్తున్నారు. ఆ తర్వాత మంచంపై ఉన్న వారు నడవలేని స్థితిలో ఉన్న ఇతర వ్యాధిగ్రస్తుల ఇంటి వద్దకే వెళ్లి వైద్యం అందజేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అంగన్‌వాడీ కేంద్రంలోని పిల్లలకు వైద్య పరీక్షలు చేసి ఆరోగ్య స్థితిగతులు రికార్డుల్లో నమోదు చేస్తున్నారు.



ఆకుతీగపాడు గ్రామంలో ఆరోగ్య పరీక్షల్లో భాగంగా వృద్ధురాలిని పరీక్షిస్తున్న ముదునూరు పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ పూజిత

ప్రణాళిక ప్రకారం శిబిరాలు



ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి గ్రామానికి రెండు సార్లు 104 వాహనంతో వెళ్తున్నాం. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు గ్రామంలో ఓపీ చూస్తున్నాం. తర్వాత మంచానికే పరిమితమైన వారి ఇంటి వద్దకు వెళ్లి వైద్యం అందజేస్తున్నాం. 68రకాల మందులు విలేజ్ హెల్త్‌క్లినిక్‌లో అందుబాటులో ఉంటున్నాయి. రోజు అన్నిహెల్త్ క్లినిక్‌ల నుంచి సమాచారం తీసుకుంటున్నాం. గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యం అందజేస్తున్నాం.

–డా.తోట రాజేష్, పెంటపాడు పీహెచ్‌సీ వైద్యాధికారి

గ్రామంలోనే వైద్య సేవలు



మాగ్రామంలో ప్రభుత్వం విలేజ్ క్లినిక్‌లు ఏర్పాటు చేసింది. దీంతో మాకు ఏ అత్యవసర వైద్యం, సమస్యలు వచ్చినా హెల్త్ క్లినిక్‌లోనే వైద్య సిబ్బంది వెంటనే సేవలు అందజేస్తున్నారు. అంతేకాకుండా ప్రతి నెలా రెండు సార్లు 104 వాహనం ద్వారా వైద్యులు గ్రామంలోకి వస్తున్నారు. అక్కడే రక్త పరీక్షలు, వైద్య పరీక్షలు నిర్వహించి అత్యవసరం అయినప్పుడు 108 వాహనంలో పట్టణాలకు తీసుకువెళ్తున్నారు.

– దొడ్డిగర్ల చంద్రయ్య, కె. పెంటపాడు,

ఘనంగా కాళహస్తీశ్వరుని దివ్య కల్యాణం



కళాహస్తీశ్వరుని దివ్య కల్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

తాడేపల్లిగూడెం (టీఓసీ): ధర్మ ప్రచార మహోత్సవాలలో భాగంగా పట్టణ ఇలవేల్పు బలుసులమ్మ అమ్మవారి ఆలయం వద్ద శుక్రవారం రాత్రి అంగరంగ వైభవంగా కాళహస్తీశ్వరుడు, జ్ఞాన ప్రసూనాంబ అమ్మవార్ల దివ్య కల్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ సతీమణి సాదీనికుమారి, యువనేత కొట్టు విశాల్ సతీమణి కీర్తిలు పీటలపై కూర్చుని పూజలు జరిపారు. అర్చకులు రాజగోపాల్ చక్రవర్తి బ్రహ్మత్వం వహించారు. భక్తులు విశేషంగా హాజరైయారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొట్టు అంజిబాబు, వట్టిప్రోలు రాము, కర్రి భాస్కరరావు, పెదప్రోలు భాస్కర్, వెలనాటి సత్తిబాబు, కొలుకులూరి ధర్మరాజు, ఈఓ సాయి తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంలపై అవగాహన అవసరం

భీమవరం (ప్రకాశంచౌక్): ప్రతి ఒక్కరూ ఈవీఎం మెషీన్లపై అవగాహన కలిగి ఉండాలని భీమవరం ఆర్టీసీ డిపో మేనేజర్ సత్యనారాయణ మూర్తి అన్నారు. ఓటు హక్కు వినియోగంపై స్థానిక ఆర్టీసీ డిపో గ్యారేజ్‌లో రెవెన్యూ శాఖ, విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో డమ్మీ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

అంబేడ్కర్ ఆశయ సాధనే లక్ష్యం



తాడేపల్లిగూడెం రూరల్: అంబేడ్కర్ స్మృతివనం ప్రారంభోత్సవానికి బయలుదేరుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు



తాడేపల్లిగూడెం (టీఓసీ): విజయవాడకు తరలివెళ్లుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

తాడేపల్లిగూడెం రూరల్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని పలువురు వక్తలు తెలిపారు. అంబేడ్కర్ స్మృతివనం ప్రారంభోత్సవ కార్యక్రమానికి విజయవాడ బయలుదేరిన పార్టీ శ్రేణుల బస్సును ఏఎంసీ ముప్పిడి సంతప్‌కుమార్ ప్రారంభించారు. తాడేపల్లిగూడెం మండలంలోని కృష్ణాయపాలెం, జగన్నాథపురం, మాధవరం, మెట్ట ఉప్పరగూడెం, పెదతాడేపల్లి, కొమ్ముగూడెం, కుంచనపల్లి, ఆరుగొలను, వెంకట్రామన్నగూడెం తదితర గ్రామాల నుంచి ప్రజలు, వైఎస్సార్‌సీపీ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ ఆదేశాల మేరకు ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్‌కుమార్ నాయకత్వంలో కొమ్ముగూడెం సొసైటీ చైర్మన్ వెలిశెట్టి నరేంద్రకుమార్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు జడ్డు హరిబాబు, కంఠమని సత్యనారాయణ, సబ్బితి బ్రహ్మయ్య, పోలిమోను శ్రీనివాస్, పరిమి తులసీదాస్, కారింకి వీర్రాజు, తమ్మిశెట్టి చుక్కయ్య, దాకే పండియ్య, ఏలూరి వెంకట్రావు, ఉర్ల నవీన్, తాడేపల్లి మోషే పాల్గొన్నారు.

విజయవాడ తరలి వెళ్లిన నాయకులు

తాడేపల్లిగూడెం (టీఓసీ): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ముందు చూపు దేశానికి శిరోధార్యమని వైఎస్సార్ సీపీ నాయకులు పేర్కొన్నారు. విజయవాడ స్వరాజ్య మైదానంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కాంస్య విగ్రహ ఆవిష్కరణకు శుక్రవారం వైఎస్సార్ సీపీ నాయకులు బస్సుల్లో తరలివెళ్లారు. తొలుత పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కర్రి భాస్కరరావు, తెన్నేటి జగజ్జీవన్, బోలెం రమణ, కొలుకులూరి ధర్మరాజు, వట్టి బుజ్జి, శీలి వెంకటేశ్వరరావు, కర్నాటి కన్నయ్య, చామన సూర్యచంద్రరావు, షఫీ, జాలపర్తి సురేష్ బాబు, కొల్లి రాజశేఖర్, నౌషాద్ మోహిద్దీన్, వెలనాటి సత్తిబాబు, నీరుకొండ పండు, మహిళలు తదితరులు ఉన్నారు.

అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు తరలివెళ్లిన నాయకులు

ఇరగవరం: విజయవాడలో శుక్రవారం నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు మండలం నుంచి దళిత నాయకులు, వైఎస్సార్ సీపీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. రాష్ట్ర పౌరసరఫరాల వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 9 బస్సుల్లో 420మంది నాయకులు, దళిత, బహుజన నాయకులు, వైఎస్సార్ సీపీ నాయకులు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో కె ఇల్లిందలపర్రు సొసైటీ అధ్యక్షుడు మల్లిరెడ్డి నాగర్జున, మండల పార్టీ అధ్యక్షుడు కొప్పిశెట్టి దుర్గా ప్రసాద్, సర్పంచ్ కంకిపాటి శ్రీనివాస్, ఎస్సీ నాయకులు బోడే జోషి, గోగిబాబీ, జాకబ్, నాగరాజు, చేబ్రోలు పెద్దిరాజు, దాయం రవి, జాలి సుబ్బారావు ఉన్నారు.



అత్తిలి: మంచిలి నుంచి విజయవాడకు బయలుదేరిన బస్సుకు జెండా ఊపి ప్రారంభిస్తున్న మండల పార్టీ నాయకులు



పెంటపాడు: రావిపాడు, కొండేపాడు గ్రామాల్లో బస్సులపై తరలి వెళ్తున్న నాయకులు

విజయవాడకు భారీగా తరలివెళ్లిన అంబేడ్కర్ అభిమానులు

అత్తిలి: విజయవాడలో నిర్మించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్మృతివనం ప్రారంభోత్సవ కార్యక్రమానికి అత్తిలి మండలం నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివెళ్లారు. మండలంలో గల 18 గ్రామాల నుంచి 8 బస్సుల ద్వారా సుమారు 500 మంది విజయవాడ తరలివెళ్లారు. అత్తిలి మండలం మంచిలి గ్రామంలో విజయవాడకు బయలుదేరిన బస్సుకు అత్తిలి ఏఎంసీ చైర్మన్ బుద్దరాతి భరణీ ప్రసాద్, వైఎస్సార్‌సీపీ మండలపార్టీ అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణలు జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ మెంబర్ మహ్మద్ అబీబుద్దీన్, ఉపసర్పంచ్ మద్దాల శ్రీనివాస్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కోరుకొల్లు వెంకట్రావు, పెద్దసంఖ్యలో ప్రజలు తరలివెళ్లారు.



తణుకు టౌన్: తేతలి వైజంక్షన్ నుంచి ఆర్టీసీ బస్సులో విజయవాడ తరలివెళ్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

భారీగా తరలిన శ్రేణులు

తణుకు టౌన్: విజయవాడలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణ సందర్భంగా నిర్వహించిన సామాజిక సమతా సంకల్ప సభకు తణుకు నియోజకవర్గం నుంచి వైఎస్సార్ సీపీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు, మాజీ ఏఎంసీ చైర్మన్‌లు చిట్టూరి వెంకట సుబ్బారావు, ఉండవల్లి జానకి, పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగం ఆనంద్‌కుమార్, పట్టణ ఉపాధ్యక్షుడు సిద్దెల పాండు, తదితరులు కార్యకర్తలు, నాయకులతో కలసి తరలివెళ్లారు.

వాహనాల్లో పయనం

పెంటపాడు: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 206 అడుగుల అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి శుక్రవారం పెంటపాడు మండలంలో నుంచి జనం తరలివెళ్లారు. పెంటపాడులో సర్పంచ్ సూర్యకళ, ఉపసర్పంచ్ కొవ్వూరి ప్రసాద్‌రెడ్డి, దర్శిపర్రులో పార్టీ గౌరవ అధ్యక్షుడు గుండుమోగుల సాంబయ్య, రావిపాడులో సర్పంచ్ పెన్నాడ సూరిబాబు, ఎంపీటీసీ సభ్యుడు బొచ్చెల తాతారావు, ఎస్సీ నాయకులు డెక్కపాటి రమణ, భరతాంజనేయులు, కొండేపాడులో దేవరశెట్టి రాంబాబు, పాలా గణపతి, కోరిమిల్లిలో వల్లూరి బ్రహ్మానందం, రామచంద్రపురంలో చల్లా లింగమూర్తి, మాజీ సర్పంచ్ కుమారస్వామి, తదితరులు జెండాలు ఊపి కార్యక్రమాలను ప్రారంభించారు. పెంటపాడు మండల కార్యాలయం వద్ద మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు చీకటిమిల్లి మంగరాజు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఉత్సాహంగా 'ఆడుదాం ఆంధ్ర'

పెంటపాడు: మండలంలో 'ఆడుదాం ఆంధ్ర' పోటీలు జోరుగు హుషారుగా సాగుతున్నాయి. కబడ్డీ, వాలీబాల్, క్రికెట్ బ్యాడ్మింటన్ పోటీలను స్థానిక ఎస్‌టీవీఎన్ స్కూల్‌లో శుక్రవారం కొనసాగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంఈఓ టీ.వీ.రామకృష్ణ, పార్టీ జిల్లా కార్యదర్శి నల్లిమిల్లి విజయనందరెడ్డిలు మాట్లాడుతూ ఉత్తమ క్రీడాకారులను తయారు చేయాలనే లక్ష్యంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించి క్రీడాకారులను ఎంపిక చేయడం అభినందనీయమన్నారు. యువశక్తి దేశానికి ఎంతో అవసరమనే ఉద్దేశ్యంలో ప్రభుత్వం ఈ కార్యక్రమాలకు రూపకల్పన చేసిందన్నారు. ఈ ఆటల పోటీలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడల ఇన్‌చార్జ్ శేఖర్, పీఈటీలు సత్తి కన్నారెడ్డి, సత్తి శ్రీనివాసరెడ్డి, సాయిహరనాథ్ రెడ్డి, చంద్రశేఖర్, యోహాన్, కృపావరం, శ్రీనివాస్,వైశాలీ, ఉమామహేశ్వరి తదితరుల ఆధ్వర్యంలో ఈపోటీలను నిర్వహించారు.



ఉత్తమ ప్రతిభ కనపరచిన క్రీడాకారులను అభినందిస్తున్న నిర్వాహకులు

ప్రాతళ్లమెరకలో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

కాళ్ల: రహదారుల అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకున్నారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు అన్నారు. కాళ్ల మండలం ప్రాతళ్లమెరక గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి శుక్రవారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. తుపాన్లు, వర్షాల వల్ల రోడ్ల అభివృద్ధి ఆలస్యమైందన్నారు. నియోజకవర్గంలో పలుచోట్ల రహదారుల నిర్మాణం చేపట్టినట్టు చెప్పారు. ప్రాతళ్లమెరక గ్రామ పరిధిలో సీఎంఓ నిధులు రూ.40 లక్షలతో 175 మీటర్ల మేర సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టామన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు వేగేశ్న బాలగణపతి వర్మ, సాగిరాజు హరివర్మ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణానికి ప్రత్యేక చర్యలు తీసుకున్న సీఎం జగన్, ఇన్‌చార్జి మంత్రి దాడిశెట్టి రాజా, డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ పెనుమత్స విశ్వనాథరాజు, వేగేశ్న బాల గణపతి వర్మ, సాగిరాజు హరివర్మ, కంతేటి సుబ్బరాజు, దంతులూరి కోటేశ్వరరాజు, ఆర్అండ్‌బీ డీఈ శ్రీనివాస యాదవ్, ఏఈ శ్రీహరిరాజు తదితరులు పాల్గొన్నారు.



కాళ్ల : ప్రాతళ్లమెరకలో రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన పీవీఎల్

బైపాస్ రోడ్డుకు మరమ్మతులు

ఆకివీడు : స్థానిక బైపాస్ రోడ్డుకు డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు ఆర్థిక సాయంతో మరమ్మతులను శుక్రవారం చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే, దివంగత పాతపాటి సర్రాజు హయాంలో తారుతో బైపాస్ రోడ్డు నిర్మించారు. అనంతరం ఆ రోడ్డును పట్టించుకున్న పాలకులు లేరు. ఫలితంగా బైపాస్ రోడ్డుపై పలుచోట్ల భారీ గోతులు ఏర్పడి వాహనాల రాకపోకలకు ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో పీవీఎల్ తన సొంత సొమ్ముతో స్థానిక ఫుట్‌పాత్ వంతెన నుంచి వెంకయ్య వయ్యేరు వంతెన వరకు సుమారు అర కిలోమీటరు మేర పూర్తిగా పాడైన రోడ్డును లెవెల్ చేయిస్తున్నారు. ఆక్రమణల్ని తొలగించి రోడ్డు వెడల్పు చేయిస్తున్నారు. స్థానిక సబ్ స్టేషన్ వద్ద నుంచి ఫుట్‌పాత్ వంతెన వరకు రిటర్నింగ్ వాల్, రోడ్డు మధ్య ప్రదేశంలో ఉన్న పిచ్చి మొక్కల్ని, వ్యర్థాల్ని తొలగిస్తున్నారు. ఈ పనులను త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళి, నగర పంచాయతీ వైస్ చైర్మన్ పుప్పాల పండు, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ సంధ్యాల సీతారామయ్య, ఆయా వార్డు నాయకులు, ఆర్అండ్‌బీ జేఈ శ్రీహరి శుక్రవారం పర్యవేక్షించారు.

కులగణనతో ప్రజలకు మేలు

ఉండి: కులగణన వల్ల ప్రజలకెంతో ఉపయోగకరమని ఎంపీడీఓ ఎస్ రవీంద్ర అన్నారు. శుక్రవారం మండల వ్యాప్తంగా నిర్వహించిన కులగణన కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షించారు. కులగణనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కులగణన ద్వారా బడుగు, బలహీన, వెనుకబడిన వర్గాల వారికి ప్రభుత్వం నుంచి సంక్షేమం పూర్తిస్థాయిలో అందించేందుకు వీలవుతుందని వివరించారు. ప్రభుత్వ ప్రత్యేక యాప్‌లో ప్రజలు తెలిపే వివరాలు నమోదవుతాయని చెప్పారు. ప్రజల డేటా భద్రంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ కె.కొండలరావు, ఏఎస్ఓ శేషురామరావు, ఎంఈఓ–2 బి.వి నాయకుడు, వీఆర్వోలు, సచివాలయ అధికారులు, వలంటీర్లు పాల్గొన్నారు.



పెదపుల్లేరులో కులగణన నిర్వహిస్తున్న అధికారులు

అందరికీ సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం



తాడేపల్లిగూడెం మండలం చినతాడేపల్లిలో రోగులను పరీక్షిస్తున్న వైద్యుడు శ్రీహర్ష



అత్తిలి మండలం కె సముద్రపుగట్టు గ్రామంలో జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమంలో వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

తాడేపల్లిగూడెం రూరల్: అందరికీ సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని సర్పంచ్ పిచ్చికల రాజారావు తెలిపారు. మండలంలోని చినతాడేపల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష 2.0 కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు ఆరోగ్యవంతంగా ఉండటానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. కొత్తగా మంజూరైన ఆరోగ్యశ్రీ కార్డులను సైతం అందిస్తున్నట్టు తెలిపారు. అనంతరం వైద్యులు శ్రీహర్ష, చైతన్య కిరణ్, నిహారికలు 940 మంది రోగులను పరీక్షించి, అవసరమైన వారికి మందులు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దూలపల్లి సత్తియ్య, ఉప సర్పంచ్ చిట్టూరి కాశీ విశ్వనాథం, గ్రామస్తులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం

ఇరగవరం: జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరమని ఫేజ్ –2 సర్పంచ్ చేబ్రోలు స్వరాజ్యం అన్నారు. మండలంలోని రేలంగి–2 సచివాలయ పరిధిలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను కూడా అందజేస్తున్నామన్నారు. ప్రజల ఆరోగ్యమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ధ్యేయమన్నారు. రేలంగి గ్రామంలో ముందుగా జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే నిర్వహించి గ్రామంలో టోకెన్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చీలీ మెంటరాజు, ఎంపీటీసీ దాసిరెడ్డి మహాలక్ష్మీ, ఎంపీటీసీ, మండల మహిళ అధ్యక్షురాలు మెట్ల కిరణ్మయి, గ్రామ పార్టీ అధ్యక్షుడు పులుపు అనిల్, పులుపు సునీల్, డీసీఎంఎస్ డైరెక్టర్ పెన్మెత్స సుబ్బరాజు, మండల పార్టీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, నాయకులు చేబ్రోలు పెద్దిరాజు, వడ్డే మార్కేండేయులు, మైనంపాము, ఎంపీడీవో ఎ శ్రీనివాస్, వైద్యులు నిమ్మల సత్యనారాయణ, రాజేంద్ర, సాయి గిరి రెడ్డి, దుర్గా భవాని, కార్యదర్శి బి లక్ష్మీనారాయణ, అధికారులు నాయకలు, జగనన్న ఆరోగ్య సురక్ష టిం సభ్యులు వైద్యులు బంగారు రవి పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోండి

అత్తిలి: గ్రామాల్లో నిర్వహిస్తున్న 2వ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అత్తిలి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కె నాగరాజు కోరారు. శుక్రవారం అత్తిలి మండలం కె సముద్రపుగట్టు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈశిబిరంలో 197 మందికి వైద్యసేవలు అందించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ వి అలేఖ్య, డాక్టర్ పి సుబ్బారావు, కంటివైద్య నిపుణుడు ఎస్ రామిరెడ్డి, సీహెచ్‌ఓ పి మురళి, హెచ్ఈ జి ప్రమీలాదేవి, ఎంపీహెచ్ఏ మేల్ జేఎస్ గనిరాజు, హెచ్‌వీ పి అమ్మాజీ, ఎంఎల్‌హెచ్‌పీ సూర్యరేఖ, ఏఎన్ఎం కె విజయ కుమారి, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.